31వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా
మంగళవారం,నవంబర్ 03 , 2026
పేజీలు : 8

టీజీఐపాస్ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 2: పరిశ్రమల స్థాపనకు టీజీఐ పాస్ ద్వారా వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో టీజీఐపాస్ ద్వారా అందిన దరఖాస్తులు, మంజూరు చేసిన అనుమతులు, పెండింగ్ అంశాలపై సోమవారం సంబంధిత శాఖల అధికా రులతో సమీక్ష నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించి, నిర్దేశిత గడువులో అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సకాలంలో అనుమతులు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. టీ-ప్రైడ్ పథకం కింద ఎస్సీలకు చెందిన నలుగురు లబ్ధిదారులకు రూ.37.33 లక్షల పెట్టుబడి -మిగతా 2లో



బాధితుల సమస్యలకు
తక్షణ పరిష్కారానికి చర్యలు

జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 2 : బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజ ల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధి తుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబం ధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీ లించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

జగిత్యాలలో కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా

భూమిని కాపాడాలని సర్పంచ్, కౌన్సిలర్, ప్రజలు కలెక్టర్‌కు వినతి



జగిత్యాల, నవంబర్ 2: జగిత్యాల జిల్లా కేంద్రంలో కోట్ల విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణ వ్యవహారం కలకలం రేపుతోంది. జగిత్యాల పట్టణ శివారు సర్వే నెంబర్ 1601 లో గల ప్రభుత్వ భూమి, దానికి ఆనుకొని ఉన్న పాత నిజామాబాద్ రోడ్డును కొందరు అక్రమంగా కబ్జా చేస్తున్నారని ఆరోపిస్తూ హస్తాబాద్ గ్రామ పంచాయతీ సర్పంచ్ డి. రాజవ్వ,జగిత్యాల మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ అల్లాల సరిత రమేష్ రావు,స్థానిక ప్రజలు జిల్లా కలెక్టర్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు.ఈ వివాదాస్పద భూమి జగిత్యాల మున్సిపాలిటీకి, హస్తాబాద్ గ్రామానికి మధ్యలో, జి.ఆర్. ఫంక్షన్ హాల్ ఎదురుగా జాతీయ రహదారి హేన్వైచ్ -63 ను ఆనుకొని ఉందని,దీని విలువ బహిరంగ మార్కెట్ లో సుమారు 2 నుండి 3 కోట్ల రూపాయల వరకు ఉంటుందని వారు పేర్కొన్నారు.గతంలో ఈ భూమి మళ్ళీ తెరపైకి కబ్జా:
అయితే, గత నాలుగు (4) నెలల క్రితం కొందరు వ్యక్తులు ప్రభుత్వం పెట్టిన హద్దురాళ్లను తొలగించి, ఆ భూమిని జెసిబిలతో చదును చేసి ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.అంతేకాకుండా దశాబ్దాలుగా ప్రజలు ఉపయోగిస్తున్న పాత నిజామాబాద్ రోడ్డును కూడా విషయంలో స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా, అధికారులు స్వయంగా వచ్చి సర్వే చేసి హద్దులు నిర్ణయించి, ఇది ప్రభుత్వ రెవెన్యూ భూమి అని సూచిస్తూ బోర్డు కూడా ఏర్పాటు చేశారని సర్పంచ్, కౌన్సిలర్ గ్రామస్తులు తెలిపారు.



మూసివేసే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయాన్ని మళ్ళీ రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, సర్వేయర్ ను పంపిస్తామని చెప్పినప్పటికీ ఇంతవరకు ఎవరూ రాలేదని, సర్వే చేయలేదని, హద్దులు మళ్ళీ నిర్ణయించలేదని వినతి పత్రంలో పేర్కొన్నారు.ప్రభుత్వ భూమిని, ప్రజల రాకపోకలకు ఉపయోగపడే పాత రోడ్డును కాపాడాలని, వెంటనే రెవెన్యూ సర్వేయర్ ను పంపి తిరిగి హద్దులు నిర్ణయించి, ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కలెక్టర్ ను కోరారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని సర్పంచ్ రాజవ్వ, కౌన్సిలర్ అల్లాల సరిత రమేష్ రావు, ప్రజలు హెచ్చరించారు.హస్నాబాద్ సర్పంచ్, కౌన్సిలర్, మాజీ సర్పంచ్ కరుణాకర్ రావు, మహేష్, వంశీ, రవి,బత్తుల గంగాధర్,రాజేశం తదితరులు కలెక్టర్ ను కోరారు.

కేసీఆర్ తలపెట్టిన కార్యక్రమాలు సర్పంచులకు ఆదర్శం

-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 2: గ్రామాల్లో కేసీఆర్ తలపెట్టిన కార్యక్రమాలు సర్పంచులకు ఆదర్శమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. సారంగపూర్ మండలం లచ్చక్కపేట సర్పంచ్ రమ-భాస్కర్ బీఆర్ఎస్ లో చేరిన సందర్భంగా సోమవారం ఆయన నివాసంలో కలిసిన సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ హయాంలో గ్రామాలను ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా మైదానాలు, దంపింగ్ యార్డులు, వైకుంఠధామాల ఏర్పాటు, ట్రాక్టర్లు, ట్యాంకర్ల కొనుగోలు చేపట్టారని గుర్తుచేశారు. రోడ్లకు ఇరువైపులా కనిపించే చెట్లు, పచ్చదనం కేసీఆర్ హయాంలో నాటినవేనన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉన్న వ్యవస్థలు కనుమరుగయ్యాయని, పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లించడం కూడా ఇబ్బందిగా మారిందని విమర్శించారు. ఎల్ నినో నేపథ్యంలో తాగునీటి ఇబ్బందులు ఉన్నా కేసీఆర్ దూరదృష్టితో మిషన్ భగీరథ తెచ్చి ప్రతి గ్రామానికి పైప్ లైన్ వేశారని, బావులు, బోర్లు ఏర్పాటు చేశారన్నారు. బీఆర్ఎస్ సర్పంచ్ అంటే ప్రత్యేకత కనబడాలని, కాంగ్రెస్ సర్పంచులకు, బీఆర్ఎస్ సర్పంచులకు తేడా కనబడాలని, పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అవసరమైతే జేబులో నుంచి పెట్టయినా గ్రామాన్ని బాగుచేయాలని, ఏడాదిలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, పెట్టిన ఖర్చులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను
సత్వరమే పరిష్కరించాలి

జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 2: ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు, వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని, సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో -మిగతా 2లో

మస్జీద్ అధ్యక్షుడికి సన్మానం



చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 2 : జగిత్యాల పట్టణంలోని మజీద్ ఏ జలీలి అధ్యక్షుడిగా ఎన్నికైన మహమ్మద్ తఫీమ్‌కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ముస్లిం మత పెద్దలు, నాయకులు, స్థానికులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడబ్ల్యూజెఎఫ్ అధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్, జగిత్యాల ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ఎంఏ.బారీ,నాయకులు ముజహిద్, మోసిక్, జహీర్, షజ్జి ఫెరోజ్, మీర్ యాసిన్ అలీ తదితరులు పాల్గొన్నారు.

బోధనలో లక్ష్యసాధనకు కృషి చేయాలి




చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 2 : ఉపాధ్యాయుల మాస వారీ లక్ష్యాల సాధనకు ప్రణాళిక రూపొందించుకుని తగిన బోధనా విధానాలకు కృషి చేయాలని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు అన్నారు.సోమవారం రాయికల్ మండలంలోని భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ప్రాథమిక పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నవంబర్ నెలలో ప్రాథమిక స్థాయి విద్యార్థులకు నిర్వహించే మిడ్ లైన్ పరీక్షకు సంబంధించి మాదిరి యాప్ ను ఉపాధ్యాయులు సాధన చేయాలన్నారు.వరఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్ కు సంబంధించిన ప్రశ్నల నిధిని రూపొందించాలని అన్నారు.రాష్ట్ర విద్యా శాఖ నవంబర్ నెలను సంపూర్ణ హాజరు మాసంగా ప్రకటించిన సందర్భంగా విద్యార్థులు,ఉపాధ్యాయుల యొక్క హాజరు శాతం పెంచాలని తెలిపారు.మండల స్థాయి పఠన పోటీలను నిర్వహించి ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు రమణి, జిల్లా ఎఫ్ ఎల్ ఎన్ సెల్ సభ్యులు కడకుంట్ల అభయ్ రాజ్, దాసరి జయంత్, అకడమిక్ ప్యానల్ తనిఖీ బృందం సభ్యులు లక్ష్మారెడ్డి, రిసోర్స్ పర్సన్లు గాజుల కిరణ్, కడకుంట్ల వినోద్, ప్రతాప్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిందితుల పట్టివేతలో
నిర్మల్ పోలీసుల ప్రతిభ

-చౌటుప్పల్ హత్య కేసు నిందితులను పట్టుకున్న నిర్మల్ జిల్లా పోలీసులు



చురకలు ప్రతినిధి,నిర్మల్, నవంబర్, 02 : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో ఆదివారం అర్ధరాత్రి జోగిని సుధాకర్(48) దారుణ హత్యకు గురయ్యారు.శిష్యులుగా ఉంటామని నమ్మించిన ఒడిశాకు చెందిన పవన్, హర్ష ఈ హత్యకు పాల్పడినట్లు సమాచారం. అనంతరం ఆయన వద్ద ఉన్న 70తులాల బంగారు ఆభరణాలు,నగదును దోచుకుని పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు కారు జీపీఆర్ఎస్ ఆధారంగా గాలింపు చేపట్టి గంటల వ్యవధిలోనే నిర్మల్ వద్ద ఇద్దరు నిందితులను పట్టుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ హత్య కేసులో నిందితులను పట్టుకోవడంలో నిర్మల్ జిల్లా పోలీసుల కృషి అభినందనీయమని ఎస్పీ ఆకాంక్ష్ తెలిపారు.



హత్య జరిగిన అనంతరం బంగారం వెండి నగదుతో మధ్యప్రదేశ్ కు పారిపోతున్నారన్న సమాచారంతో గంజాల్ టోల్ ప్లాజా వద్ద సోన్ సీఐ గోవర్ధన్, ఎస్ఐ లింబాద్రి అప్రమత్తమయ్యారు. నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులను ఎస్పీ అభినందించారు.

నిఘా నీడలో హరిదాస్ నగర్

-కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా 8 సీసీ కెమెరాల ఏర్పాటు
-కెమెరాలను ప్రారంభించిన సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 02 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్ నగర్ గ్రామం నిఘా నీడలోకి వచ్చింది. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా గ్రామ పంచాయతీ సహకారంతో ఏర్పాటు చేసిన 8 సీసీ కెమెరాలను సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సీసీ కెమెరాల ప్రాధాన్యత, నేరాల నియంత్రణలో వాటి పాత్రపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ.. కమ్యూనిటీ పోలీసింగ్, 'నేను సైతం' కార్యక్రమాల్లో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో జిల్లావ్యాప్తంగా సీసీ కెమెరాల ఏర్పాటును నిరంతరం ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ గ్రామాలు, కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.నేరాల నియంత్రణ, నేరాలకు పాల్పడిన నిందితులను త్వరగా గుర్తించడం, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా నేరాలను అరికట్టడంతో పాటు నిందితులపై త్వరితగతిన చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని వివరించారు.గ్రామాల భద్రత ఒక్క పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరి సమష్టి బాధ్యత అని అన్నారు. పోలీసులకు ప్రజలు సహకరిస్తూ నేరరహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్, ఎస్ఐ రమేష్, గ్రామపంచాయతీ సర్పంచ్ చిర్రామ్ నాగరాజు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ మెడిపల్లి దేవానందం, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు వైస్ చైర్మన్ నంది కిషన్, ఏఎంసీ డైరెక్టర్లునాయకులు బుగ్గ కృష్ణమూర్తి శర్మ బండారి బాల్‌రెడ్డి గుర్రాల రాజిరెడ్డి,పలువురు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు మహిళలు తదితరులుపాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను
సత్వరమే పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి... నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
ప్రజావాణి కార్యక్రమానికి 75 ఫిర్యాదులు, వినతులు అందాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. ప్రసూనాంబ, డిఆర్ఓ కె. వై ప్రసాద్, ఆర్డీవో లు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహ రావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

టీజీఐపాస్ దరఖాస్తులను
సకాలంలో పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి....రాయితీ మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులకు ప్రోత్సాహకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం వి.మధులత, ఈడీ అనిల్ కుమార్, ఎల్డీఎం రామ్ కుమార్, ఆర్డీఓ సమ్దాని మహమ్మద్, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల అధికారి సుజాత, ఎన్పీడీసీఎల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులపై
తక్షణ చర్యలకు ఎస్పీ ఆదేశాలు



చురకలు ప్రతినిధి,నిర్మల్, నవంబర్, 02 : నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులు వెల్లడించిన సమస్యలను ఎస్పీ క్షుణ్ణంగా విని, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. ఫిర్యాదులను చట్టపరంగా సమగ్రంగా పరిశీలించి, బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా స్వీకరించి, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి అనవసర జాప్యం చేయకుండా, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారికి పూర్తి సహకారం అందించాలని స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీసు శాఖ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు ప్రజావాణి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలందించడం ద్వారా పోలీసు శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని జిల్లా ఎస్పీ.జానకి షర్మిల తెలిపారు

పొగాకు రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 2 : పొగాకు రహిత జగిత్యాల జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.సుజాత అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మల్టీ మెంబర్ కన్వర్జెన్స్ కమిటీ



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ సుజాత మాట్లాడుతూ సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులు వస్తాయని, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. కోట్పా చట్టం ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసేవారిపై జరిమానాలు విధిస్తామని, జిల్లాలోని అన్ని విద్యాసంస్థలను టొబాకో ఫ్రీగా మారుస్తామని తెలిపారు. రాబోయే 60 రోజులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

ఆయుష్ మల్టీపర్పస్ వర్కర్లకు నవంబర్ 6న రాత పరీక్ష



చురకలు విలేకరి,జగిత్యాల, నవంబర్ 2 : ఆయుష్ విభాగంలో మల్టీపర్పస్ వర్కర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నవంబర్ 6న రాత పరీక్ష నిర్వహించనున్నట్లు జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 వరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నవంబర్ 6న ఉదయం 11 గంటలకు జగిత్యాల కలెక్టరేట్ సముదాయంలోని మీటింగ్ హాల్ (సమావేశ మందిరం రూమ్ నెం.38)లో రాత పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులు నిర్దీత సమయానికి 15 నిమిషాలు ముందుగా హాజరు కావాలని సూచించారు.

ప్రజావాణికి రెండు దరఖాస్తులు



చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం నవంబర్ (02) : తెలంగాణ ప్రభుత్వం ప్రజా సమస్యలను స్థానిక స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంతో చేపట్టిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం సోమవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించారు.ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం రెండు దరకాస్తులు స్వీకరించినట్లు ఎంపిఓ రామకృష్ణ రాజు తెలిపారు.ఈ రెండు వినతులు రెవెన్యూ శాఖకు సంబంధించినవిగా గుర్తించి,తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత శాఖ అధికారులకు పంపించినట్లు పేర్కొన్నారు.ప్రజలు తమ సమస్య లను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు ప్రజావాణి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయిలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మరణించిన హోంగార్డుల కుటుంబాలకు పోలీస్ శాఖ అండగా ఉంటుంది

-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 2 : మరణించిన హోంగార్డుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ మరణించిన హోంగార్డుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా మంజూరు చేసింది. జగిత్యాల జిల్లాలో విధులు నిర్వహిస్తూ మరణించిన హోంగార్డులు సుబ్బరాజు, శంకరయ్య కుటుంబాలకు ఈ సహాయం మంజూరైంది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన పోలీస్ అధికారులు, సిబ్బంది, హోంగార్డుల కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యత అని, ప్రభుత్వం ద్వారా అందాల్సిన సంక్షేమ పథకాలు, ఆర్థిక ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఎక్స్ గ్రేషియా మంజూరు చేసిన ప్రభుత్వానికి, పోలీస్ శాఖకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

రైతులు చెరుకు సాగుకు ముందుకు రావాలి

-మండలంలో గాయత్రి షుగర్స్ అధికారుల సూచన
-నాలుగు గ్రామాల్లో రైతులకు అవగాహనలో
-యూనిట్ జనరల్ మేనేజర్ సత్యనారాయణ



చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం నవంబర్ (02) : రైతులు వ్యవసాయంలో పంటల మార్పిడికి ప్రాధాన్యతనిస్తూ చెరుకు సాగు చేపట్టాలని గాయత్రి షుగర్స్ కామారెడ్డి యూనిట్ జనరల్ మేనేజర్ సత్యనారాయణ సోమవారం సూచించారు. ఒకే రకమైన పంటను ఏటా సాగు చేయకుండా పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవడం ద్వారా వ్యవసాయంలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని, చెరుకు సాగు పట్ల రైతులు ఆసక్తి చూపించి సాగు విస్తీర్ణాన్ని పెంచాలన్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్రండి, మూలరాంపూర్, బర్దిపూర్, వేములకుర్తి గ్రామాల్లో గాయత్రి షుగర్స్ కామారెడ్డి యూనిట్ అధికారులు పర్యటించి రైతులకు చెరుకు సాగుపై అవగాహన కల్పించారు. గ్రామాల్లోని రైతులతో నేరుగా మాట్లాడి ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులు, పంటల సాగు విధానాలు, చెరుకు సాగుకు అనుకూలమైన పరిస్థితులపై వివరించారు. అధికారులు మాట్లాడుతూ వ్యవసాయంలో పంటల మార్పిడి ఎంతో ముఖ్యమని, వరుసగా ఒకే పంటను సాగు చేయడం కంటే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవడం ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవడంతో పాటు సాగులో ఎదురయ్యే సమస్యలను తగ్గించుకునే అవకాశం ఉంటుందని వివరించారు. చెరుకు పంట సాగు చేపట్టే రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని, సాగు ప్రారంభం నుంచి పంట కోత వరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.చెరుకు సాగుకు సంబంధించిన పద్ధతులు,విత్తనం ఎంపిక,నాటే విధానం,ఎరువుల వినియోగం,నీటి యాజమాన్యం, కలుపు నివారణ, చీడపీడల నియంత్రణ వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.పంటను ఆరోగ్యంగా పెంచేందుకు వ్యవసాయ నిపుణుల సూచనలు పాటించాలని తెలిపారు. సాగులో ఏవైనా సందేహాలు,సమస్యలు ఎదురైతే సంబంధిత ఫీల్డ్ అధికారులను సంప్రదించి తగిన సలహాలు పొందాలని సూచించారు.రైతులు చెరుకు సాగువైపు మొగ్గు చూపితే పంటల వైవిధ్యానికి అవకాశం ఏర్పడటంతో పాటు వ్యవసాయంలో కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని అధికారులు వివరించారు. రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టి అందుబాటులో ఉన్న వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించు కోవాలని కోరారు.ఈ అవగాహన కార్యక్రమంలో సర్పంచ్ తరి రామనుజం,కల్లెడ గంగాధర్,కానుగంటి లాస్య ప్రియ, సంఘం అమృత,ఉపసర్పంచ్‌లు బర్మ మల్లయ్య, తెడ్డు రాజరెడ్డి, బీంకర్ అఖిల్, నాయకులు దేశేట్టి రాజరెడ్డి,విడిసీ చైర్మన్ ఎడిపెళ్ళి మురళి,అరె రమేష్, కోబ్బజి లక్ష్మీ నర్సయ్య,సున్నం రాజం, గాయత్రి షుగర్స్ కామారెడ్డి యూనిట్ అసిస్టెంట్ మేనేజర్ వాసు, ఫీల్డ్ ఆఫీసర్లు లక్ష్మణ్, బోస్ ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

రోస్టర్ పాయింట్లు సవరించి మాలలకు న్యాయం చేయ్యాలి

-రోస్టర్ విధానంపై మాల సంఘాల నిరసన
-ఇబ్రహీంపట్నం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి



చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం నవంబర్ (02) : తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అనంతరం అమలవుతున్న రోస్టర్ విధానాన్ని పునఃసమీక్షించి, మాల సామాజిక వర్గానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని గ్రామాల మాల సంఘాల నాయకులు సోమవారం ఇబ్రహీంపట్నం డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రోస్టర్ సవరణ కమిటీ నాయకులు రుద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రస్తుత 100 పాయింట్ల రోస్టర్ విధానంలో గ్రూప్-3కు22వ పాయింట్‌లో మొదటి అవకాశం కేటాయించడం వల్ల మాల నిరుద్యోగ యువతకు అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు .రోస్టర్ పాయింట్లను సవరించి అన్ని సామాజిక వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఇందులో భాగంగా మెట్ పల్లి పాత తాలూకా పరిధిలోని వివిధ మండలాల తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. నవంబర్ 15న కోరుట్లలో భారీ సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాల సంఘం మండల అధ్యక్షుడు కారం ఇంద్రయ్య, ఉపాధ్యక్షులు రవి, విపుల్, కార్యదర్శి వినోద్, మెట్ పల్లి పాత తాలూకా నాయకులు రాజారెడ్డి, నర్సయ్య,శోభన్, మురళి,లక్ష్మణ్ వివిధ గ్రామాల మాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వర్షకొండకు నూతన పాక్స్ కేంద్రం మంజూరు చేయాలి

- జిల్లా కలెక్టర్ ను కోరిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం నవంబర్ (02) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో నూతనంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సోమవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ను కోరారు. ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేయనున్న పాక్స్ కేంద్రాల జాబితాలో వర్షకొండ గ్రామాన్ని కూడా చేర్చి,నూతన కేంద్రాన్ని మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షకొండ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన రైతులు పాక్స్ సేవలు పొందేందుకు ప్రస్తుతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,రైతులు తమ వ్యవసాయ అవసరాల కోసం ఇతర ప్రాంతాల్లోని సహకార సంఘాలపై ఆధారపడాల్సి వస్తోందని, దీనివల్ల సమయం, ప్రయాణ ఖర్చులతో పాటు అనేక అసౌకర్యాలు ఎదురవుతున్నాయన్నారు.గ్రామంలోనే పాక్స్ కేంద్రం ఏర్పాటు చేస్తే వర్షకొండతో పాటు పరిసర గ్రామాల రైతులకు వ్యవసాయ రుణాలు,ఎరువులు, విత్తనాల సరఫరా,పంటల కొనుగోళ్లు తదితర వ్యవసాయ సహకార సేవలు స్థానికంగానే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని, రైతులు తమ పనుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గడంతో పాటు వ్యవసాయ కార్యకలాపాలకు మరింత వెసులుబాటు కలుగుతుందని,రైతుల సమస్యలు,గ్రామ అవసరాలను పరిగణనలోకి తీసుకుని వర్షకొండ గ్రామాన్ని నూతన పాక్స్ కేంద్రాల ఏర్పాటులో భాగంగా చేర్చాలని ఎమ్మెల్యే కోరారు. రైతులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు గ్రామీణ వ్యవసాయ రంగానికి సహకార వ్యవస్థ మరింత బలోపేతం అయ్యేలా వర్షకొండలో నూతన పాక్స్ కేంద్రం మంజూరుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.

బియ్యం వ్యాపారులు నిబంధనలు పాటించాలి

-ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

చురకలు ప్రతినిధి, జగిత్యాల,నవంబర్ 2 : జగిత్యాల జిల్లాలోని రైస్ మిల్లులు, హోల్ సేల్, రిటైల్ బియ్యం వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, ఉల్లంఘిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని జిల్లా పౌరసరఫరాల అధికారి స్పష్టం చేశారు.సోమవారం ఆయన మాట్లాడుతూ మార్కెట్లో కృత్రిమ కొరత సృష్టించకుండా, అధిక ధరలకు విక్రయించకుండా నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి మిల్లు, దుకాణం ఎదుట నిబంధనల ప్రకారం బోర్డులు, పత్రాలు ప్రదర్శించాలని, అక్రమ నిల్వలు, ఎంఆర్పీ ట్యాంపరింగ్, తూకంలో మోసాలకు పాల్పడరాదని ఆదేశించారు. అక్రమ నిల్వలు, ధరల ట్యాంపరింగ్, రికార్డులు సక్రమంగా లేకుంటే నిత్యావసర సరుకుల చట్టం ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని, డీటీలు, ఫుడ్ ఇన్ స్పెక్టర్లు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి



చురకలు విలేకరి, జగిత్యాల,నవంబర్ 2 : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లు సోమవారం జగిత్యాల కలెక్టరేట్ కు భారీగా తరలివచ్చారు.ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపట్టగా, పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీగా కలెక్టరేట్ కు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. తమ పెండింగ్ సమస్యలు,వేతనాల పెంపు తదితర న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అనంతరం కలెక్టరేట్ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

ముదిరాజులను బిసిడిలోనే కొనసాగించాలి



చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 2 : ముదిరాజులను బిసిఏలో చేర్చాలన్న ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకొని ముదిరాజులను బిసి డిలోనే కొనసాగించాలని మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు అర్మూరి లక్ష్మినారాయణ అన్నారు.సోమవారం రాయికల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగార్జునకు గంగాపుత్ర మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల సొసైటీల ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజులను బిసి ఎ చేర్చాలని చేసిన వాఖ్యలు వెనక్కి తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బిసిఎలో ఇప్పటికే 58 కులాలు ఉండి కేవలం 7శాతం రిజర్వేషన్తో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.రాజకీయ, ఉద్యోగ,సామజిక అవకాశాలు సరిగ్గా రావడం లేదని ముదిరాజులను చేర్చితే మరింత నష్టపోతమన్నారు.గతంలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముదిరాజులను బిసి ఎ లో చేర్చాలని వాక్యాలు చేయగా ఆనాడే హైకోర్టు కొట్టివేసిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణం మత్స్య పారిశ్రామిక సంఘం ఉపధ్యక్షులు కల్లెడ శేఖర్,గ్రామాల సంఘ సభ్యులు రాజేష్,తోపాలకు ఆసన్న,కూనారపు భూమేష్,ఉట్నూరి హన్మండ్లు,దేశవేణి నరేష్,తోకల రాజారెడ్డి,యెల్ల చిన్న నర్సయ్య,బండారి సుధాకర్,గుమ్ముల రాజేశం,గంగారాజు,వెంకటి,బీమారాజ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మా.. నన్ను విడిచిపెట్టి వెళ్లకమ్మా...

-శిశు గృహంలో చిన్నారి ఆవేదన వైరల్
-హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా బాలుడిని అప్పగించలేదు
-బాలుడిని అప్పగించాలని తల్లిదండ్రుల ఆవేదన...
కలెక్టర్కు వినతి



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 2 : ఐదు రోజుల వయసులో దత్తత తీసుకుని మూడేళ్లుగా ప్రేమగా పెంచుకుంటున్న పసికందును శిశు సంరక్షణ కేంద్రానికి తరలించడంతో తల్లిదండ్రులు న్యాయం కోసం పోరాడుతున్నారు.బాలుడిని తరలించే సమయంలో అమ్మా.. నన్ను తీసుకెళ్ల మా.. నన్ను విడిచిపెట్టి వెళ్లకమ్మా అంటూ వేడుకుంటున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు అక్టోబర్ 16న బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబర్ 28న ఉత్తర్వుల ప్రతిని బాలల సంక్షేమ కమిటీ (సీడబ్ల్యూసీ) అధికారులకు అందజేసినా బిడ్డను అప్పగించలేదని తల్లిదండ్రులు పేర్కొన్నారు. దీంతో అక్టోబర్ 29న హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు.ఈ నేపథ్యంలో సోమవారం ప్రజావాణిలో జగిత్యాల జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తల్లి కన్నీరు మున్నీరైంది. శిశు సంరక్షణ కేంద్రంలో బాలుడి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, హైకోర్టు ఉత్తర్వులు అమలు చేసి తమ బిడ్డను వెంటనే అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.

సంకల్పానికి బాసటగా నిలుస్తా



చురకలు విలేకరి, మల్లాపూర్, నవంబర్ 2 : మంచి సంకల్పానికి రూపకల్పన చేస్తున్న సర్కారు బడి పాట చిత్రీకరణ చేపడుతున్న లింగంపల్లి నరేష్ యూనిట్ కు బాసటగా నిలుస్తానని సర్పంచ్ దప్పుల పద్మ-నర్సయ్య దంపతులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గుండంపల్లి గ్రామంలో సర్కారు బడి పాట చిత్రీకరనను ప్రారంభించారు. బడుగు, బలహీన వర్గాల పిల్లల్లో చైతన్యం నింపి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నందుకు అభినందనీయమన్నారు. ఈ సంకల్పానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ అంతడుపుల పుష్పలత, నర్సయ్య, మాజీ సర్పంచ్ మామిడి లక్ష్మారెడ్డి, వీడీసీ సభ్యులు అంతడుపుల గంగాధర్, మారు శేఖర్ రెడ్డి, పాల్తేపు రాజారెడ్డి, కల్వకుంట నరేష్, గొర్రె మోహన్, దప్పుల నరేష్, గుర్రపు సతీష్, ముత్యాల లక్ష్మీనారాయణ, మార్గం మారుతి, సామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో నెల రోజులు పోలీస్ యాక్ట్ అమలు

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 2 : శాంతిభద్రతల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా నవంబర్ 1 నుండి 30 వరకు నెల రోజుల పాటు పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పోలీసుల అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.నిబంధనలకు విరుద్ధంగా డీజే వినియోగించరాదని,శాంతిభద్రతలకు భంగం కలిగించే, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.

యువకుడి మృతిపై వైద్యపరమైన వివరాల సేకరణ



చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 2 : జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు ధర్మపురి మండలం లోని రాజారం గ్రామానికి చెందిన వేముల వినీత్ అనే యువకుడు మృతి నేపథ్యంలో, ఆయనకు అందించిన వైద్య చికిత్సకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నట్లు జిల్లా డిప్యూటీ వైద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు.సోమవారం మృతుడు ఎక్కడెక్కడ వైద్య చికిత్స పొందారు,ఎలాంటి చికిత్స అందించారు, చికిత్స అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది అనే అంశాలపై వివరాలు సేకరిస్తున్నమన్నారు. ఇందులో భాగంగా మొదట రాజారం గ్రామాన్ని సందర్శించి,మృతుని కుటుంబ సభ్యులు, బంధువులతో మాట్లాడి వివరాలు తెలుసుకోవడం జరిగిందని అలాగే స్థానికంగా వైద్య చికిత్స అందించిన వైద్యునితో కూడా మాట్లాడి వివరాలు సేకరించమని అదేవిధంగా ధర్మపురి పట్టణంలోని లక్ష్మీనరసింహ హాస్పిటల్లోని ఫిజీషియన్తో కూడా ఈ కేసుకు సంబంధించిన వైద్య చికిత్స,ఆరోగ్య పరిస్థితులపై చర్చించి వివరాలు సేకరించమని పేర్కొన్నారు.ఇంకా తదుపరి విచారణలో భాగంగా అవసరమైన వైద్య రికార్డులు,చికిత్స వివరాలను సేకరించి, మరణానికి గల కారణాలపై సమగ్ర నివేదికను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సమర్పిస్తామన్నారు.

బీమా పథకాలపై అవగాహన



చురకలు విలేకరి,మల్లాపూర్, నవంబర్ 2 : మండలంలోని గుండంపల్లి గ్రామ కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలపై ఎజిఎం జి.మహేష్, మల్లాపూర్ బ్రాంచ్ మేనేజర్ అంజయ్య, ఫీల్డ్ ఆఫీసర్ దిలీప్ అవగాహన కల్పించారు.ఈ మేరకు అర్హులన వారందరికి పథకంలో నమోదు చేయడమే కాకుండా ఖాతాదారులకు రీ- కేవైసీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది శ్రావణ్,ప్రవీణ్,రంజిత్, సిరిపూర్ పాక్స్ సీఈవో రాజేశ్వర్ రెడ్డి,తదితరులున్నారు.

మంథని సీనియర్ జర్నలిస్టు రాము మృతి

-అంతిమయాత్రలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించిన పాత్రికేయులు



చురకలు పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,కమాన్‌పూర్ (మంథని) నవంబర్ 2 : మంథనికి చెందిన సీనియర్ జర్నలిస్టు,ప్రజాక్రాంతి విలేఖరి పెండ్యాల రామ్ కుమార్ (రాము) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు.కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు.విషయం తెలుసుకున్న తోటి పాత్రికేయులు, ప్రజాక్రాంతి కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.రాము మృతి పాత్రికేయ లోకానికి జర్నలిస్ట్ ఉద్యమానికి తీరని లోటని గత 20 సంవత్సరాలుగా టీయూడబ్ల్యుజే ఐజేయూకు అనేక హోదాలలో కమిట్ మెంట్‌తో పనిచేసారు అతనిమరణం తీరని లోటని సోమవారం జరిగిన ఆయన అంతిమయాత్రలో స్థానిక పాత్రికేయులు,వివిధ పత్రికలు,మీడియా ఛానెళ్ల రిపోర్టర్లు,ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. రాము ఇంటి నుండి ప్రారంభమైన అంతిమయాత్ర మంథని లోని గోదావరి నది వరకు కొనసాగింది. రాము అమర్ రహే అంటూ నినాదాలు మిన్నంటాయి. భార్య అనిత కూతురు శ్రీనిధిల రాము తల్లి మల్లీశ్వరి రోదనలు ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించాయి.

కుటుంబానికి అండగా ప్రజాక్రాంతి...

రాము కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందని తెలుసుకున్న ప్రజాక్రాంతి ఎడిటర్ గాండ్ల శ్రీనివాస్ స్పందించారు. రాము కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని సమస్త ప్రజాక్రాంతి పాత్రికేయులకు పిలుపు నిచ్చారు.“మన తోటి పాత్రికేయుడి కుటుంబానికి అండగా నిలవడం మన బాధ్యత. ప్రతి ఒక్కరూ తమ వంతుగా తోచిన సహాయం చేయాలని అన్నారు. రాము తండ్రి తిరుమలయ్య మృతి చెంది పది రోజులు గడపక ముందే పెండ్యాల రామ్ కుమార్ మృతి చెందడం బాధాకరంగా ఉందని అన్నారు.రాము మృతి పత్రిక లోకానికి పెద్దపల్లి జిల్లా కు లోటని సీనియర్ పాత్రికేయులు పేర్కొన్నారు.రాము పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రజాక్రాంతి యాజమాన్యం ప్రార్థిస్తోంది. ఈ అంతిమయాత్రలో ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు నగునూరి శేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎలగందుల రవీందర్ టీ యూడబ్ల్యూజే కరీంనగర్ జిల్లా అధ్యక్షులు,ప్రజా క్రాంతి ఎడిటర్ గాండ్ల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడ చంద్రశేఖర్ ఎలక్ట్రానిక్ మీడియా ఉమ్మడిజిల్లా కార్యదర్శి ఊరడి రవీందర్ పాత్రికేయులు సంపత్, అశోక్, జబ్బార్ ఖాన్, కొమరోలు మారుతి, అంకరి కుమార్, అంకరి ప్రకాష్, అంజి, మహమూద్ ఖాన్, తగరం రాజు, గోపాల్, ప్రజాక్రాంతి పాత్రికేయులు రాచమల్ల సుగుణాకర్, కాసం శ్రీనివాస్ రెడ్డి,శ్రీకాంత్,జాడీ జీవన్,సునీల్, ఎండి రఫీక్,జే రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్‌కు వినతి



చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 02 : వీణవంక మండలంలోనీ పోతిరెడ్డిపల్లి నుండి హిమ్మత్‌నగర్ క్రాస్ వరకు దెబ్బతిన్న రోడ్డును వెంటనే బాగుచేయాలని పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గజ్జల మొగిలయ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్, అధికారులతో మాట్లాడి పనులను త్వరగా పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు ఐలవేణి కుమారస్వామి,నరుకుడి రమేష్, గెల్లు అశోక్, కొలిశెట్టి సుమన్ పాల్గొన్నారు.

నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని) నవంబర్ 2 : మంథని పట్టణం లో సీనియర్ పాత్రికేయుడు పెండ్యాల రామ్ .కుమార్ మరణించగ పార్థీవ దేహాన్నికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుపూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబాన్ని పరామర్శించిన సానుభూతి వ్యక్తం చేశారు.ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని దేవుని ప్రార్థించారు.

గ్రేటర్ ప్రెస్‌క్లబ్‌కు ఎన్నికలు నిర్వహించండి

-బైలా నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న కార్యవర్గం
-రెండేళ్ల పదవీకాలం ముగిసినా ఎన్నికల ఊసే లేదు
-హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లకు టీడీఎంయూ ఆధ్వర్యంలో వినతిపత్రాలు



చురకలు ప్రతినిధి,హనుమకొండ నవంబర్ 02 : గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌కు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ డిజిటల్ మీడియా యూనియన్ (టీడీఎంయూ) డిమాండ్ చేసింది.ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్‌పేయి,సత్యశారదలను యూనియన్ నేతలు కలిసి వినతిపత్రాలు అందజేశారు.ప్రెస్‌క్లబ్ బైలా ప్రకారం కార్యవర్గం పదవీకాలం రెండేళ్లు మాత్రమేనని, గడువు ముగిసినా ఎన్నికలు నిర్వహించకపోవడం సభ్యుల హక్కులకు విఘాతమని పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌కు 2022 డిసెంబర్‌లో ఎన్నికలు జరిగాయని,ఈ లెక్కన 2024 డిసెంబర్‌తోనే ప్రస్తుత కార్యవర్గం పదవీకాలం ముగిసిందని కలెక్టర్లకు వివరించారు. అయినప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా కార్యవర్గం కొనసాగు తుండటంపై సభ్యుల్లో ఆందోళన నెలకొందన్నారు.క్లబ్ నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీ తనం ఉండాలంటే వెంటనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని కోరారు.

అర్హులైన సభ్యులతో ఓటర్ల జాబితా రూపొందించాలి

ఎన్నికల జాప్యంపై ప్రస్తుత కార్యవర్గం నుంచి వివరణ తీసుకోవాలని, అర్హులైన సభ్యులతో ఓటర్ల జాబితా రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైతే బైలా నిబంధనల ప్రకారం అడహాక్ కమిటీని ఏర్పాటు చేసి ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అరెల్లి కిరణ్ గౌడ్,ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన నాగరాజు,కోశాధికారి పల్లె రవి వంశీ మోహన్,ఉపాధ్యక్షుడు మెహన్ రావు,సహాయ కార్యదర్శి బూర నగేష్,కార్యవర్గ సభ్యులు సలెందర్ రవీందర్,ముల్క రవి,దాసరి ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలు

-అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలు, సభలు నిర్వహించరాదు



చురకలు ప్రతినిది ఎల్లారెడ్డిపేట నవంబర్ 02 : రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలీస్ యాక్ట్ 1861 అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. నవంబర్ 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నెల రోజుల పాటు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించారు.పోలీస్ యాక్ట్ ప్రకారం పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వినియోగించడంపై కూడా నిషేధం ఉంటుందని పేర్కొన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడరాదని, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే విధంగా చట్టవ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.జిల్లాలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎస్పీ పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు పోలీసు శాఖకు సహకరించి ఆంక్షలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.

భవిత కేంద్రంలో ఘనంగా దివ్యాంగ విద్యార్థుల క్రీడా పోటీలు



చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 2 : వీణవంక మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రంలో సోమవారం దివ్యాంగ విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను మండల విద్యాధికారి ఎస్. శోభారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం, ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా మ్యూజికల్ చైర్, డ్రాయింగ్, రన్నింగ్, ఫ్రాగ్ జంప్ తదితర పోటీలు నిర్వహించగా, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారనీ,విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని, స్వతంత్రంగా జీవించాలనే సంకల్పాన్ని నింపుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి, ఉపాధ్యాయులు నాగిరెడ్డి, ప్రత్యేక ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, రాజ్ కుమార్, శ్రీనివాస రాజు, పీఈటీ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన మహిళకు రూ.60 వేల జరిమానా



చురకలు ప్రతినిది ఎల్లారెడ్డిపేట నవంబర్ 02 : బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన మహిళకు ఎక్సైజ్ అధికారులు రూ.60 వేల జరిమానా విధించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన అనరాసి పోచవ్వ గతంలో బైండోవర్ చేయగా, విధించిన షరతులను ఆమె ఉల్లంఘించినట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు.ఈ నేపథ్యంలో సోమవారం ఆమెకు రూ.60 వేల జరిమానా విధించినట్లు ఎక్సైజ్ సీఐ రెండ్ల విజేందర్ తెలిపారు. బైండోవర్ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే పీడీ చట్టాన్ని కూడా ప్రయోగిస్తామని ఆయన హెచ్చరించారు. బైండోవర్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

కత్తిపోట్లకు గురైన ఉపసర్పంచ్



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 02 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామ ఉపసర్పంచ్ బొడ్డ రాజు కత్తిపోట్లకు గురయ్యారు. గ్రామంలో పెయింటర్‌గా పనిచేస్తున్న మెదక్ జిల్లా మీర్జాపేటకు చెందిన అజ్మీరా శ్రీనివాస్ ఆదివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో ఉపసర్పంచ్ రాజుపై కత్తితో దాడి చేసినట్లు తెలిసింది.గ్రామంలో శ్రీనివాస్‌కు మరికొందరు వ్యక్తులకు మధ్య గొడవ జరగగా, వారు పరస్పరం దాడి చేసుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో అక్కడికి చేరుకున్న ఉపసర్పంచ్ బొడ్డ రాజు ఇరువర్గాలకు సర్దిచెప్పి గొడవను ఆపేందుకు ప్రయత్నించారు. అయితే ఆగ్రహానికి గురైన శ్రీనివాస్ ఉపసర్పంచ్ రాజును కత్తితో పొడిచినట్లు సమాచారం.దీంతో గాయపడిన ఉపసర్పంచ్‌ను స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.సంఘటనపై సమాచారం అందుకున్న ఎల్లారెడ్డిపేట పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. అసలు గొడవకు కారణాలేమిటి? ఉపసర్పంచ్‌పై దాడికి దారితీసిన పరిస్థితులేమిటి? అనే విషయాలు తెలియాల్సి ఉంది. పోలీసుల విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడికానున్నాయి.

హత్యాయత్నం కేసులో నిందితుడికి రిమాండ్



చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట నవంబర్ 02 : ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామ ఉపసర్పంచ్ బొడ్డ రాజుపై కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని ఎల్లారెడ్డిపేట పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ విషయాన్ని ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఓ.వెంకటేష్ వెల్లడించారు.పెయింటింగ్ పని నిమిత్తం బండలింగంపల్లికి వచ్చిన అజ్మీర శ్రీను దాడికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.బాధితుడి తండ్రి బొడ్డు బాలనర్సు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట ఎస్సై ఎన్.రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు లో భాగంగా నిందితుడు అజ్మీర శ్రీనును అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ ఓ.వెంకటేష్ తెలిపారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలు చిన్నచిన్న విషయాలకే ఆవేశానికి లోనై గొడవలు, దాడులకు పాల్పడవద్దని సూచించారు.చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా పోలీసులను ఆశ్రయించాలని ప్రజలకు సూచించారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

-లేకుంటే ప్రభుత్వంపై పోరాటమే
-హామీలు నెరవేర్చకపోతే ఉద్యమం తప్పదు
-విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పేరి వెంకట్ రెడ్డి



చురకలు ప్రతినిధి హుజూరాబాద్, నవంబర్ 2 : రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తోందని,ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పేరి వెంకట్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం హుజూరాబాద్ పట్టణంలోని వివిఆర్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఉస్మాన్ పాషా సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విశ్రాంత ఉద్యోగులు ఎన్నో ఏళ్లుగా తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రకటించాల్సిన వేతన సవరణ సంఘం నివేదికను, నూతన వేతన సవరణలను ప్రభుత్వం ఇంతవరకు ప్రకటించకపోవడం విచారకరమన్నారు. ఉద్యోగ విరమణ పొందిన వారికి అందాల్సిన గ్రాట్యుటీ, సెలవుల నగదీకరణ వంటి ఆర్థిక ప్రయోజనాలు సైతం సకాలంలో అందడం లేదని విమర్శించారు.ప్రభుత్వం నూతన ఆరోగ్య కార్డులు జారీ చేసినప్పటికీ, అనారోగ్య సమస్యలతో కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లినప్పుడు సరైన వైద్య సహకారం అందడం లేదని తెలిపారు. ఆరోగ్య కార్డులు ఉన్నా వైద్య సేవలు సక్రమంగా అందకపోవడం వల్ల విశ్రాంత ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.త్వరలో జరగనున్న శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించ కుండా ఇదే నిర్లక్ష్య ధోరణిని కొనసాగిస్తే, ఉద్యోగులందరూ ఐక్యంగా ఏర్పడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తారని హెచ్చరించారు. తమ హక్కుల సాధన కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.డి. ఉస్మాన్ భాష, జిల్లా ప్రధాన కార్యదర్శి జాలి మహేందర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విశ్రాంత ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు ఇలాసాగరం వీరస్వామి, దుర్గాజి, రాజమణి, గంజి జయవర్ధన్, విష్ణుదాసు గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ఉస్మాన్ పాషా కు ఘన సన్మానం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా నియమితులైన హుజురాబాద్ కు చెందిన ఉస్మాన్ భాషను వివిఆర్ ఫంక్షన్ హాల్ లో సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ.. నాడు ఉపాధ్యాయ సంఘం నాయకునిగా, పిఆర్టియు నేతగా ఉద్యోగ వర్గాలకు ఉస్మాన్ పాష ఎన్నో సేవలు అందించారని గుర్తు చేశారు. ప్రస్తుతం విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకునిగా హుజురాబాద్ యూనిట్కు సేవలు అందించారని, అలాగే జిల్లా సంఘానికి కూడా ప్రాతినిత్యం వహించారని ప్రశంసించారు. తాజాగా ఆయన.. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారని ఆయనకు సంఘం తరపున సంపూర్ణ సహకారం ఉంటుందని, తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తారని నమ్మకం తమకుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని ఉస్మాన్ పాషా స్పష్టం చేశారు.

30వ వార్డులో ప్రత్యేక పారిశుధ్య సమస్యల పరిష్కార కార్యక్రమం



-ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో మున్సిపల్ చైర్‌పర్సన్ పర్యటన

చురకలు ప్రతినిధి హుజూరాబాద్ నవంబర్ 2 : హుజురాబాద్ పట్టణంలోని 30వ వార్డులో నెలకొన్న ప్రజా సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించే లక్ష్యంతో మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు సోమవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ స్థానిక సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత మున్సిపల్ అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వార్డులో పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రత, మౌలిక సదుపాయాలు, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులపై అధికారులతో సమీక్షించారు. ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించడంతో పాటు గుర్తించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషన్, మేనేజర్ భూపాల్ రెడ్డి, ఏఈ నరేష్, పట్టణ ప్రణాళిక అధికారి శ్రీకాంత్, ఆర్ఐ శ్రీకాంత్, పర్యావరణ ఇంజినీర్ వినయ్, పారిశుధ్య పర్యవేక్షకుడు కిరణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వినయ్, మున్సిపల్ సిబ్బంది వేణు, వార్డు అధికారి అశోక్, జవాన్లు అనిల్, రాజు, సిబ్బంది శ్రీధర్, వీరస్వామి, భిక్షపతి, హరితహారం సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ యువకుడికి డాక్టరేట్ పట్టా

-అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనా వ్యాసాల ప్రచురణ
-రంజిత్‌కు పలువురు అభినందన



చురకలు ప్రతినిధి హుజూరాబాద్ నవంబర్ 2 : హుజురాబాద్ పట్టణానికి చెందిన యెదులాపురం రామబ్రహ్మం (విశ్రాంత ఉపాధ్యాయుడు) కుమారుడు యెదులాపురం రంజిత్ కుమార్ ఇంజినీరింగ్ విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) పట్టాను సాధించారు. ప్రతిష్ఠాత్మకమైన శాస్త్రీయ, నూతన పరిశోధనల అకాడమీ నుంచి ఆయన ఈ ఉన్నత విద్యా పట్టాను పొందారు.పరిశోధనా సంస్థల విభాగంలో జాతీయ స్థాయి ర్యాంకింగ్స్ లో తొమ్మిదో స్థానంలో నిలిచిన ఈ అకాడమీ నుంచి డాక్టరేట్ పొందడం విశేషం.హైదరాబాద్‌లోని జాతీయ రసాయన సాంకేతిక పరిశోధనా సంస్థలో విశ్వవిద్యాలయ నిధుల సంఘం జాతీయ అర్హత పరీక్ష జూనియర్ పరిశోధనా ఉపకార వేతనం సహకారంతో తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. ఆయన పరిశోధన ప్రధానంగా సూక్ష్మ నిర్మాణం కలిగిన ఇనుము ఆక్సైడ్లు, ప్రత్యేక లక్షణాలతో కూడిన స్పినెల్ ఫెరైట్ల తయారీ,విశ్లేషణతో పాటు వాటి అయస్కాంత లక్షణాలు,శక్తి నిల్వ వినియోగాలపై కేంద్రీకృతమైంది. ఈ పరిశోధనల ద్వారా వెలువడిన ఫలితాలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన శాస్త్రీయ పరిశోధనా పత్రికల్లో మొత్తం 17పరిశోధనా వ్యాసాల రూపంలో ప్రచురితమ య్యాయి.ఉన్నత స్థాయి పరిశోధనా రంగంలో ప్రతిభను చాటుకుంటూ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ద్వారా రంజిత్ కుమార్ హుజూరాబాద్ పట్టణానికి గర్వకారణంగా నిలిచారు. ఆయన సాధించిన ఈ ఘనతపై తండ్రి రామబ్రహ్మం, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పట్టణ విద్యావేత్తలు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు. భవిష్యత్తులో పరిశోధనా రంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నారు.

సహకార సంఘ సభ్యుల అవగాహన సదస్సు

-సహకార సంఘ సభ్యుల అవగాహన సదస్సు



చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 2 : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్, జైన ఆధ్వర్యంలో ఎఫ్‌పీఓ (ఫార్మర్‌ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్) సభ్యుల అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సొళ్ళ నరేష్‌లు హాజరయ్యారు.ఎఫ్‌పీఓలో 750 మంది రైతులు ఒక్కొక్కరు రెండు వేల రూపాయల చొప్పున వాటా చెల్లించగా, మొత్తం పదిహేను లక్షల వాటా ధనానికి సమానంగా కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా మరో పదిహేనులక్షల మ్యాచింగ్ ఈక్విటీ గ్రాంట్ పొందేందుకు ప్రతిపాదన ఉందని. ఈ పదిహేను లక్షల నిధులను ఉపయోగించి మొత్తం ముప్పై లక్షల పెట్టుబడితో రైతులకు ప్రయోజనం చేకూర్చే ఎఫ్‌పీఓ వ్యాపార కార్యకలాపాలను ప్రారంభించి, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించడం జరుగు తుందని తెలిపారు.ఈ సందర్భంగా రైతుల అభిప్రాయాలు, సూచనలు, సలహాలను సేకరించి, ఎఫ్‌పీఓ ద్వారా రైతులకు ఉపయోగకరంగా ఉండే వ్యాపార కార్యకలాపాలపై చర్చించారు. ముఖ్యంగా సీడ్ ప్రాసెసింగ్ యూనిట్, రైస్ మిల్లు, మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్ వంటి వ్యాపార అవకాశాలపై చర్చించడం జరిగింది.స్థానిక రైతుల అవసరాలు,అందుబాటులో ఉన్న వనరులు,వ్యాపార అవకాశాలను దృష్టిలో ఉంచుకొని,రైతులకు అనుకూల మైన యూనిట్‌ను ఎంపిక చేసి ప్రారంభించే దిశగా ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందని ఈ ప్రతిపాదనలకు ఎఫ్‌పీఓ సభ్యులు తమ అంగీకారం తెలిపారు.రైతుల అభిప్రాయాలకు ప్రాధాన్యతనిస్తూ, రైతుల ఆర్థిక అభివృద్ధి, ఆదాయ వృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా ఎఫ్‌పీఓను అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని ఈ సదస్సులో నిర్ణయించారు .ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ఎఫ్‌పీఓ వ్యాపార అవకాశాలపై అవగాహన పెరగడంతో పాటు, భవిష్యత్తులో రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా వ్యాపార కార్యకలాపాలను ప్రారంభించేందుకు మార్గం సుగమ మైందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జైన సర్పంచ్ గడ్డి లక్ష్మీ,రాజారం సర్పంచ్ జెల్ల బుచ్చన్న,సంఘ ఉపాధ్యక్షులు మూల మోహన్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు కుక్కల చిన్న గంగారెడ్డి,సౌదం రాజయ్య,తాడుక తిరుపతి,అన్నాపురం తిరుపతి, దండవేణి గంగమల్లయ్య, సముద్రాల సత్తయ్య, జిల్లా సహకార అధికారి కార్యాలయ అదప్సన్ అధికారి అసద్ , జిల్లా ఎఫ్‌పీఓ అధికారి మునిర్ సీఈఓ సాగర్ రావు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

-కలెక్టర్ చిత్రా మిశ్రా



చురకలు ప్రతినిధి కరీంనగర్ ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. సంబంధిత శాఖల అధికారుల ను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీలో ప్రజావాణి నిర్వహించగా.. అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాసరెడ్డి, డిఆర్ఓ స్వామి.. తదితర శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం దరఖాస్తులు 287 రాగా.. అత్యధికంగా కరీంనగర్ ఆర్డీవో కార్యాలయానికి 121, కరీంనగర్ నగర పాలికకు 45, హుజురాబాద్ ఆర్డీవో కార్యాలయానికి 39 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కోర్టు కేసులు, లోకాయుక్త కేసులు, ఎన్ హెచ్ఆర్సీ, విద్యా సంబంధిత దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.ఆయా మండలాలు రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం తో పాటు అధికారుల పనితీరును డీఆర్వో స్వయంగా పర్యవేక్షిస్తారని తెలిపారు.అధికారులు తప్పనిసరిగా గ్రామాల్లో పర్యటించాలి.ఎల్ నినో నేపథ్యంలో 'జలసిరి' పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి.ఆరు తడి పంటల సాగును ప్రోత్సహించాలి.వీ-బీజీ-రాంజీ పనులు వేగవంతం చేయాలి.పైపులై న్, వాటర్ ట్యాంక్ లీకేజీలు, నీటి వృథా అరికట్టాలి.

ప్రతి వ్యక్తి నీటిని పొదుపు చేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

కలెక్టర్ చిత్రా మిశ్రా

ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ.. ప్రజలు నేటి సంరక్షణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లాకేంద్రంలోని ఐడీఓసీ లో ప్రజావాణి అనంతరం కలెక్టర్ మాట్లాడారు. అధికారులు విధిగా పర్యటించాలి..ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో అధికారులు తీసుకుంటున్న చర్యలను రాష్ట్ర ప్రభుత్వం నిశితంగా గమనిస్తుందని..మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా గ్రామాల్లో పర్యటిస్తూ..ప్రజల సాయంతో నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వారంలో ఏ ప్రాంతాలకు వెళ్లారు.. చేపట్టిన అవగాహన కార్యక్రమాలతో నివేదిక రూపొందిం చాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, పశుసంవర్ధక శాఖ ల అధికారులు.. గ్రామాల్లో తరచుగా పర్యటిస్తూ ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను,పాటించాల్సిన పంట మార్పిడి పద్ధతులను వివరించాలన్నారు.ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని వివరించారు.మండల స్థాయిలో రివ్యూ నిర్వహించండి.మండలంలో చేపట్టిన వీ బీజీ రాంజీ పనులు, నీటి సమస్యలు, ఇతర అభివృద్ధి పనులపై అధికారులు తరచుగా సమీక్ష నిర్వహించాలని పేర్కొన్నారు.పనుల పురోగతి ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తీసుకోవాల్సిన చర్యలను సిబ్బందికి వివరించాలని ఆదేశించారు.

కరువు పునరావాస చర్యలపై దృష్టి సారించండి

తాగునీటి సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కరువు పునరావాస చర్యలతో పాటు.. భూగర్భ జలాల స్థితి, పశుగ్రాసం కొరత, వీ బీ జీ రాంజీ పనులపై దృష్టి సారించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాసరెడ్డి, డీఆర్ఓ స్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ ఉప్పుల నాగరాజును పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 02 : ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామానికి చెందిన ఎంపీటీసీ ఉప్పుల నాగరాజు ను ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పరామర్శించారు.ఉప్పుల నాగరాజు అనారోగ్యంతో ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి రాగాఈ విషయం తెలుసుకున్న ఏఎంసి చైర్మన్ మేడిపల్లి దేవానందం వైస్ చైర్మన్ నంది కిషన్ డైరెక్టర్ కంచర్ల రాజు సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ బాయ్ గుండాడి రాంరెడ్డి బండారుబాల్‌రెడ్డి,గుర్రాల రాజిరెడ్డి చెరుకు ఎల్లయ్యయాదవ్ సోమవారం వెళ్లి పరామర్శించారు.

పేదల సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం



చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 2 : పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం అని జిల్లా గ్రంధాలయ చైర్మన్ సంఘనబట్ల దినేష్ అన్నారు. సోమవారం మండలం లోని తీగల ధర్మారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పేదల గురించి ఏనాడు కూడా పట్టించుకోలేదు మరి ఎవరికి కూడా గత పది సంవత్సరాల నుండి ఇల్లు ఇవ్వలేదని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఊరుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో ప్రతి ఊరుకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ పందిరి అశోక్ ధర్మపురి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీపిరి చెట్టి రాజేష్ రాయపట్నం సర్పంచి రాందేవ్ మొగిలి,దోనూర్ సర్పంచ్ దాసరి పురుషోత్తం మాజీ సర్పంచులు జంగిలి ప్రభాకర్ గంధం గంగయ్య ఉపసర్పంచ్ ఎండి రషీద్ వార్డు సభ్యులు సల్లూరి జలజ మైలారపు నీలిమ గంధం సత్తయ్య ఎండి సెంసు,గంధం రమేష్ గంధం రాజయ్య, కమలాకర్ రావు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాక్ పార్లమెంట్‌లో ద్వితీయ స్థానం

-విద్యార్థిని హిమజకు కలెక్టర్ అభినందన



చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 2 : పీఎంశ్రీ పథకం ఆధ్వర్యంలో హైదరాబాద్ లో అక్టోబర్ 30, 31న నిర్వహించిన రాష్ట్రస్థాయి మాక్ పార్లమెంట్ పోటీల్లో జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంప్ పీఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని హిమజ ద్వితీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్.దినేష్‌లు విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.నాయకత్వ లక్షణాలు,ప్రజాస్వామ్య విలువలు పెంపొందించడంలో ఇలాంటి పోటీలు దోహదపడతాయని డీఈవో తెలిపారు.ఈ విజయం ఉపాధ్యాయుల సమిష్టి కృషికి నిదర్శనమన్నారు. విద్యార్థినికి గైడ్ టీచర్‌గా ఎం.ప్రవీణ్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.అమర్ నాథ్ రెడ్డి,ఉపాధ్యాయులు శ్రీదేవి,గంగయ్య,అనూజ,మనోహర్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థిని



చురకలు, విలేఖరి,వెల్గటూర్,నవంబర్ 02 : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లె మోడల్ స్కూల్ విద్యార్థిని చీకటి రమ్య జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికై నట్లు ఫిజికల్ డైరెక్టర్ గంగాధర్ తెలిపారు.ఇటీవల జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ పోటీకి ఎంపికై ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి పోటీలకు నిర్మల్ లో పాల్గొనడానికి అవకాశం దక్కించుకుంది.ఈ పోటీలో సోమవారం అత్యంత ప్రతిభ కనబరిచి పంజాబ్‌లో జరిగే జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు సెలెక్ట్ కావడం పట్ల ప్రిన్సిపాల్ సందీప్ రాజ్‌తో పాటు పాఠశాల సిబ్బంది రమ్యను అభినందిస్తూ రాబోయే రోజుల్లో ఉన్నత క్రీడాకారిణిగా ఎదగాలని ఆకాంక్షించారు.పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గంగాధర్ కృషి, ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ ఘనత సాధించినట్లు క్రీడాకారిని రమ్య స్పష్టం చేసింది.

సింగరేణిలోని ఐదు గనులకు

జాతీయస్థాయిలో ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు

-కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే చేతుల మీదుగా అవార్డులు స్వీకరించిన సింగరేణి సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి
-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క అభినందనలు



సింగరేణి భవన్, నవంబర్ 02 :ఉత్తమ మైనింగ్ పద్ధతుల అమలు, పర్యావరణ హిత చర్యలు, కార్మికుల సంక్షేమం, సౌకర్యాల కల్పనలో ఉత్తమ కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థ.. 2024-25 ఆర్థిక సంవత్సరానికి జాతీయస్థాయిలో 5 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్‌ను సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది. సోమవారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌పూర్‌లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు,గనుల శాఖ సహాయ మంత్రి శ్రీ సతీష్ చంద్ర దూబే చేతుల మీదుగా.. సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ బుద్ధప్రకాష్ జ్యోతి ఈ అవార్డులను అందుకున్నారు.ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్న గనులలో.. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్‌కేఎన్‌టీ, ఆర్‌కే-6 ఇంక్లైన్, సత్తుపల్లి ఏరియాకు చెందిన జేవీఆర్ ఓసీ-2, బెల్లంపల్లి ఏరియాకు చెందిన ఖైరీగూఢ ఓసీ, రామగుండం-3కి చెందిన ఆర్‌జీఓసీ-1గనులు ఉన్నాయి. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రతీ ఏడాది దేశంలో అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్‌ను ఇస్తుంది.అత్యుత్తమ స్టార్ రేటింగ్ సాధించిన గనుల యాజమాన్యాలను అభినందిస్తూ అవార్డులను.. అందిస్తూ ఉంటారు. ఇలా స్టార్ రేటింగ్ ఇవ్వడం కోసం బొగ్గు గని పనితీరు, రక్షణ చర్యలు, నిర్వహణ, సౌకర్యాలు, పర్యావరణహిత చర్యలు, కార్మిక సంక్షేమం వంటి 84 అంశాలను పరిగణనలోకి తీసుకుని మార్కులను కేటాయిస్తారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పి ఉన్న గనులలో పై 84 అంశాలను కేంద్ర బొగ్గు శాఖ నుంచి వచ్చిన పరిశీలక బృందం ప్రత్యక్షంగా పరిశీలించి మూల్యాంకనం జరుపుతుంది.ప్రాథమిక మూల్యాంకనం తర్వాత వీటి నుంచి అత్యుత్తమ గనులను ఎంపిక చేస్తారు.ఇలా ఎంపిక చేసిన వాటిలో ఇంకా అత్యుత్తమమైన వాటిని మరో కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. మొత్తం 100 మార్కుల్లో 91 కన్నా ఎక్కువ మార్కులు సాధించిన గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారు.ఈ విధంగా సింగరేణి సంస్థలో ఈసారి ఐదు గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం అభినందనీయం.ఈ గనుల నిర్వహణ, పర్యావరణ చర్యలు,సంక్షేమ కార్యక్రమాలు,ఉత్పత్తి సాంకేతికత వంటి అంశాలలో ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్నందు వల్లే ఈ అవార్డులు సాధించడం జరిగింది.దీనిపై సీఎండీ శ్రీ బుద్ధప్రకాష్‌జ్యోతి హర్షంవ్యక్తం చేశారు. గనుల యాజమాన్యాల కు,కార్మికులకు తన అభినందనలు తెలిపారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క అభినందనలు..

సింగరేణిలో ఐదు గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడంపై సింగరేణి అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క అభినందించారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరిన్ని గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించి రాష్ట్ర ప్రతిష్టను పెంచాలన్నారు.ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో బొగ్గు మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రెటరి శ్రీ సనోజ్ కుమార్ ఝా, కోల్ కంప్ట్రోలర్ శ్రీ సతీష్ కుమార్, కోల్ ఇండియా సీఎండీ శ్రీ సాయిరాం, సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) శ్రీ కే. వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్) శ్రీ టి.శ్రీనివాస్, రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎస్.మధుసూదన్, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎం.శ్రీనివాస్, బెల్లంపల్లి ఏరియా ఏజీఎం శ్రీ నరేందర్, సత్తుపల్లి జేవీఆర్ ఓసీ2 మేనేజర్ శ్రీ రాజేశ్వర్, ఆర్కే న్యూటెక్ మేనేజర్ శ్రీ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు ఉత్తర్వుల మేరకు బాలుడిని

తల్లిదండ్రులకు అప్పగిస్తాం

-సీడబ్ల్యూసీ అనుమతి, పరిపాలనాపరమైన కారణాలతో అప్పగింతలో జాప్యం
-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 2 : జగిత్యాల జిల్లాలో దత్తత తీసుకుని పెంచుకుంటున్న బాలుడిని అధికారులు శిశు సంక్షేమ కేంద్రానికి తరలించారంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతున్న వార్తల పై జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ స్పందించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ బాలుడిని పెంచుకుంటున్న తల్లిదండ్రులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, హైకోర్టు జారీ చేసిన ఇంటరిమ్ రిలీఫ్ ఉత్తర్వుల మేరకు బాలుడిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. బాలుడిని పెంచుకుంటున్న మహిళ సామాజిక మాధ్యమాల్లో వెల్లడించిన వివరాల ప్రకారం, తమకు సంతానం లేకపోవడంతో హిందూ సంప్రదాయం ప్రకారం బాలుడిని దత్తత తీసుకుని గత మూడేళ్లుగా పెంచుకుంటున్నామని,అయితే ఈ వ్యవహారం పై వచ్చిన వార్తల నేపథ్యంలో అధికారులు బాలుడిని శిశు సంక్షేమ కేంద్రానికి తరలించారని ఆమె పేర్కొన్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ విషయం పై బాలుని తల్లిదండ్రులు న్యాయవాది ద్వారా హైకోర్టును ఆశ్రయించగా, బాలుడిని వారికి అప్పగించాలని ఇంటరిమ్ రిలీఫ్ ఉత్తర్వులు జారీ అయినట్లు తెలిపారు. సీడబ్ల్యూసీ అనుమతి, ఇతర పరిపాలనాపరమైన ప్రక్రియల కారణంగా బాలుడిని అప్పగించడంలో కొంత జాప్యం జరిగిందని, ఈ ప్రక్రియను పూర్తి చేసి సోమవారం రాత్రి లేదా మంగళవారం ఉదయం బాలుడిని అతని తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

చిగురుమామిడి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

-బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి డిమాండ్
-తహసిల్దార్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ పార్టీ మహాధర్నా



చురకలు విలేఖరి చిగురుమామిడి, నవంబర్ 2 : దశాబ్దాల కాలంగా కరువుతో అల్లాడుతున్న చిగురుమామిడి మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న చిగురుమామిడి మండలంలో ఇంతటి తీవ్రమైన కరువు పరిస్థితులు ఉన్నా,ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని ధ్వజమెత్తారు.దశాబ్దాలుగా మెట్ట ప్రాంతంగా ఉన్న ఈ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులకు న్యాయం చేయలేని పక్షంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందోననే ఈర్ష్యతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని నాయకులు ఆరోపించారు.ఒకవైపు ప్రాజెక్టులను గాలికొదిలేసి,మరోవైపు వరి వేయవద్దంటూ రైతులను భయభ్రాంతులకు గురి చేయడం దుర్మార్గమన్నారు. ప్రస్తుతం మండలంలో నెలకొన్న పరిస్థితులు ప్రకృతి ఇచ్చిన కరువు కాదని,కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనం వల్ల తెచ్చిన కరువు అని వారు స్పష్టం చేశారు.చిగురుమామిడి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని,మండలానికి కరువు సహాయం కింద పెద్ద ఎత్తున ప్రత్యేక నిధులు మంజూరు చేసి,వెంటనే విడుదల చేయాలన్నారు. 420అబద్ధపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుంటే వెంటనే దిగిపోవాలన్నారు.రైతులకు న్యాయం జరిగే వరకు, మండల ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ కనకయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,మాజీ సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, సర్పంచ్ బోయిని రమేష్,మాజీమండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, మాజీసర్పంచ్‌లు సన్నీల్ల వెంకటేష్, బెజ్జంకి లక్ష్మణ్,మాజీ ఎంపీటీసీ సభ్యులు మిట్టపల్లి మల్లేశం,కత్తుల రమేష్ యాదవ్,పెసరి రాజేశం,హనుమండ్ల సత్యనారాయణ,బుర్ర తిరుపతి గౌడ్,ఎస్ కే సిరాజ్, ఉపసర్పంచ్‌లు మేడబోయిన రాజు, కాసర్ల హరీష్,కాశబోయిన రాజు యాదవ్,శ్యామకూర సంపత్ రెడ్డి,నాగేల్లి రాజిరెడ్డి,చెప్యాల నారాయణరెడ్డి, తాటికొండ సందీప్ రెడ్డి,కత్తుల ప్రశాంత్ ,అంజిరెడ్డి,సిద్దెంకి రాయమల్లు,తోట శ్రీనివాస్,చెరుకు సంజీవ్,కిష్టారెడ్డి,వార్డ్ సభ్యుడు లక్ష్మయ్య,పరిపాటి రవీందర్ రెడ్డి, బండారి మల్లేశం,పాండావుల సంపత్,మ్యాదరవేణి ప్రవీణ్ యాదవ్, బిళ్ళ చంద్రరెడ్డి,మహంకాళి కొమురయ్య ,కాలువల సంపత్ రెడ్డి,మల్లికార్జున్, షరీఫ్,చెరుకు హరీష్,సతీష్,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు క్రీడా పోటీలు



-విజేతలకు బహుమతులు అందజేసిన ఎంఈఓ విడపు శ్రీనివాస్

చురకలు ప్రతినిధి హుజూరాబాద్ నవంబర్ 2 : హుజూరాబాద్ మండల పరిధిలోని దివ్యాంగ విద్యార్థులకు సోమవారం క్రీడాపోటీలు నిర్వహించారు .మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడా పోటీల్లో దివ్యాంగ విద్యార్థులు ఉత్సాహంగా, సంతోషంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఇలాంటి పోటీల వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యం, ఉత్సాహం పెరుగుతాయని, తాము కూడా అన్ని రంగాల్లో రాణించగలమనే నమ్మకం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు,సహాయక ఉపకరణాల తో పాటు ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ పోటీల్లో కుర్చీ పరుగు, రన్నింగ్,ఫ్రాగ్ జంప్,క్యారం,డ్రాయింగ్, బకెట్ ఇన్ ద బాల్ అంశాల్లో విద్యార్థులు పాల్గొన్నారు.పోటీలు ముగిసిన అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ డీఎం శోభారాణి,ఐఈఆర్‌పీ దిడ్డి జ్యోతి, స్పెషల్ ఎడ్యుకేటర్లు పైడాకుల సదయ్య, రావుల స్వాతి,ఫిజియోథెరపిస్ట్ ఐలేని స్వప్న,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ,సీఆర్‌పీ తాళ్లపల్లి అమరేందర్, తల్లిదండ్రులు, దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.